# ప్రకృతితో సహజీవనం కోసం ... లోక విద్య జన ఆందోళన

ప్రస్తుతము భారతదేశము ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలలో ప్రజలు వారి నివాసాల నుండి, భూముల నుండి, వారి జీవనాధారమైన పనుల నుండి, వృత్తుల నుండి తొలగించబడటం కోపంగా గమనిస్తున్నారు. అయితే, వారేమి ఊరికే లేరు. భూనిర్వాసితులైన రైతులు తమ భూములును తమ నుండి లాక్కోవడాన్ని, అరకొర ధరలు చెల్లించడాన్ని ఉద్యమరూపేణా నిరసిస్తున్నారు. అలాగే, ప్రకృతి ఒడిలో జీవించే ఆదివాసీలు, అడవి బిడ్డలు తమ జీవనాధారమైన ప్రకృతి వనరులను పరిశ్రమల పేరిట కొల్లగొట్టడాన్ని గూడా తీవ్రంగా గర్హిస్తున్నారు. మురికివాడలలో నివసించే పేద ప్రజలు త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్తు మొదలైన ప్రాథమిక అవసరాలకోసం పోరాడుతున్నారు. తోపుడుబండ్లపై చిన్నచిన్న వ్యాపారాలు చేసి పొట్టనింపుకునే కుటుంబాలు, చేతివృత్తులతో తరతరాలుగా జీవించే కుటుంబాలు తమ జీవనానికి పోటీగా బహుళజాతి సంస్థలు, ప్రపంచ మార్కెట్లు, సూపర్ మార్కెట్ల ప్రవేశంతో వారి జీవనాధారాలకు దూరం చేయబడ్డారు. ఈ విడివడి నిరసనలకు పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న నాయకులకు సరైన మార్గం, సమన్వయం లేనందువల్లనే ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది.

## లోక విద్య - విద్యార్థత:

పైన ఉదహరించిన, తమ జీవనాధారాలకు దూరం చేయబడ్డ అనువంశిక వృత్తుల సమాజాలలోని సభ్యులెవరూ కళాశాలలలో విద్యనేర్చుకొన్నవారు కారు. వారు తరతరాలుగా తమ పూర్వీకులనుండి, అనువంశికంగా నిరంతరంగా పెంపొందించుకున్న ప్రజ్ఞతో, ప్రయోగాలతో అత్యున్నత విద్యను నేర్చుకున్నారు. దానినే మనం 'లోక విద్య' అంటున్నాం. ఈ అద్భుతమైన లోక విద్యను ప్రజలనుండి దూరం చేసిననాడు, ఈ లోక విద్యనే ఆధారంగా చేసికొని బ్రతికే కుటుంబాల ఆర్థిక స్థితిగతులు తలక్రిందలవడమేగాక వారిని సామాన్య కూలీలుగా మిగల్చగలదు. అందుకే లోక విద్య అంటే ప్రజల సహజ విజ్ఞానము నశించి పోకుండా పోరాడవలసిన ఆగత్యమెంతైనా ఉంది. ఈ అనువంశిక సహజ విజ్ఞానం వాళ్ళ బ్రతుకు ప్రపంచంలో ఒక ముఖ్య భాగం, బలం, జీవనాధారం. ఈ సమాచార యుగంలో లోక విద్య ఒక్కటే ప్రపంచ విజ్ఞానంలో దేశదేశాల ప్రజల జీవనస్థాయిని ఉన్నతికి తీసుకెళ్ళే ఏకైక సాధనం.

ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు రైతులైతేనేమి ఇతర ప్రజానీకమైతేనేమి ఇంతకు ముందు చూపని ధృడ నిశ్చయాన్ని చూపుతున్నారు. తమదైన పద్ధతుల ద్వారా,

తాకట్టు పెట్టజాలని తమ జీవనాన్ని, తమ సహజ విజ్ఞానాన్ని, విలువలను, నమ్మకాలను, పద్ధతులను, తమకు కావలసిన జ్ఞానసంపాదన మార్గాలకు వారు రక్షణ కోరుకుంటున్నారు. ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా ప్రతీచోట ఒక కొత్త రకం అలజడి, ఆందోళనకు అంకురార్పణ అణచివేయబడ్డ, సంగ్రహించబడ్డ, సారూప్య ప్రజల మనోగత భావజాలం, ప్రకృతికి సంబంధించి ఐక్యతాభావం, దీన్ని గొలుసులాగ ఏర్పాటు చేసేదే లోక విద్య. ప్రకృతిని నాశనం చేసే శాస్త్రాలు బదులు ప్రకృతితో సహజీవనం చేసేదే లోకవిద్య.

అంటే దీని భావం రైతులు, ఆదివాసీలు, చేతివృత్తి పనివారు, స్త్రీలు, తోపుడుబండ్ల వ్యాపారులు, పనివారు వీరందరూ లోక విద్య పరిధిలోని వారే. లోక విద్య జీవించే హక్కును కాలరాయడాన్ని ప్రశ్నించడమే కాదు, ఒక నూతన ప్రపంచ నిర్మాణాన్ని కోరుకుంటోంది. పైన తెలిపిన ప్రజలు ప్రస్తుత పెట్టుబడి మరియు వ్యాపార సంబంధమైన విజ్ఞానమునకు దీటుగా లోక విద్య ఒక్కటే నిలబడగలదని నొక్కి చెప్పాలి. ఇంకా నీతివంతమైన సమాజము, సత్యము, సాంఘీక ఆర్థిక సమానత్వము లోక విద్య ఆధారిత జ్ఞానము ద్వారానే సంభవమని ప్రకటించాలి. ఇంతకు ముందు మనలో అంతర్గతముగా నూతన సమాజ మార్పునకు సంబంధించిన భావజాల నివశులుగా కాక లోక విద్య ద్వారానే అది సాధించబడుతుందనే అర్థము చేసుకోవాలి. అటువంటి లోక విద్య విజ్ఞానం ఒక్కటే ఆర్థిక సామాజిక, రాజకీయ, సాంఘీక సంస్కృతి మార్పుకు సంబంధించిన నూతన ఊహ, ఆలోచనలకు పాదు కాగలదు. ఈ జరగవలసిన ప్రక్రియకు రూపు, దిశలను నిర్దేశించగల ఏకైక సాధనం 'లోక విద్య జన ఆందోళన'.

## లోక విద్య జన ఆందోళన:

ప్రపంచ ఆర్థిక, పర్యావరణ సంక్షోభం ఎలా కోట్లాది ప్రజానీకాన్ని దుర్భర దారిద్య్రంలోకి తన ఆలోచనాసరళి ద్వారా నెట్టి, ప్రకృతి సహజ వనరులను కొల్లగొట్టి బహుకొద్ది మందిని అత్యంత ధనికులుగా తయారు చేసిందో మనం గమనిస్తూ ఉన్నాం. ఐతే 'లోక విద్య ఆందోళన' అనే జ్ఞాన సంపన్నమైన ఈ ఆందోళన తమను ఎవరైతే అమాయక ప్రజానీకం క్రింద, తెలివితక్కువ ప్రజల క్రింద జమకట్టారో ఆ ఆధునిక శాస్త్ర ప్రయోగశాలలు, విశ్వవిద్యాలయాలు, నూతన ప్రభుత్వాల మీదనే నిరసన వ్యక్తపరుస్తుంది. విస్తృతజ్ఞానము ఆధునిక సాంకేతిక ప్రయోగశాలలలో, విశ్వవిద్యాలయాల్లో, నూతన ప్రజావ్యతిరేక ప్రభుత్వాలలో ఉండదని ప్రపంచ ప్రజల ప్రగాఢ విశ్వాసం. నిజానికి, అది నూటికి నూరుపాళ్ళు నిజం. నిజమైన జ్ఞానవిద్య అంటూ ప్రపంచంలో ఏదైనా ఉందంటే అది ఒక్క లోక

విద్యలో మాత్రమే. అది సహజ విద్య. అనుభవపూర్వక విద్య. అందువలన లోక విద్యకు మించిన విద్య ప్రపంచంలో ఏదీలేదని మనం గమనించాలి. ఐతే, ఆ విద్య ఆర్థిక రాబడికి సంబంధించినది మాత్రమే కాదు. అది పూర్తిగా వ్యాపారపరమైన, అవమానకరమైన దినచర్యలలో, ప్రజాసంస్థల కార్యకలాపాలలో ఉపయోగించేది కాదు. అందువలన, నిజాయితీతో జీవించే ప్రజలు బీదవారిగా రాజకీయ కార్యకాలాపాలతో సంబంధం లేకుండా ఉన్నారు. ఈ కారణాల దృష్ట్యా, ప్రజల జ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక రాజకీయ ఉద్యమాన్ని నడపవలసిన అవసరమున్నది. ఈ ఉద్యమం పేరే 'లోక విద్య జన ఆందోళన'.

రైతులు మరియు చేతివృత్తుల చిల్లరమల్లర వ్యాపారులు, చిన్న వర్తక శ్రేణులు, స్త్రీలు మరియు యువకులకు సంబంధించిన ఉద్యమనేతల కలయికతో లోక విద్యా అవలోకనముతో ఒక సదస్సు జరుపు ప్రయత్నం చేయుచున్నాం. ఈ సదస్సు నుండే లోక విద్య ద్వారా ప్రస్తుత సంక్షోభ పరిస్థితులను ఎలా నివారించగలమో చెప్పడమే లక్ష్యం.

## ప్రపంచవ్యాప్త విజ్ఞాన కదలికలు:

ఈ రోజు ప్రపంచ పాతరాజకీయ ఆలోచనలకు భిన్నంగా ఒక నూతన ప్రజావిజ్ఞాన కదలికలన్ని మనం గమనిస్తున్నాం. ఇంతవరకు రాజకీయ చర్చల్లో అగుపడని భారతీయ లోక విద్య అలోచనలూ, బొలివియాలోని మాతృభూమి హక్కులూ, ఈక్వెడారులోని ప్రకృతి హక్కులు, కంపెషినియా గుండా బయలుదేరిన ప్రపంచరైతుల ఆహార భద్రతా ఉద్యమాలు, పెట్టుబడితనంపై నిరసనలు మరియు కొద్దిమంది చేతుల్లో చిక్కుకున్న విజ్ఞాన విముక్తికై ఉద్యమిస్తున్న ఐరోపా, అమెరికా దేశాలలోని ఉద్యమాలను మనం చూస్తున్నాం. వ్యక్తిగత ఆస్తుల సంపాదనా లక్ష్యంతో నిండిన "నేటి శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన విజ్ఞానమే జ్ఞానమని", చలామణీ చేస్తున్న నమ్మాకాన్ని ఈరోజు ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరిస్తూ తమ లోక విద్యా జ్ఞానం తమ నమ్మకాలే అసలైన జ్ఞానంగా నొక్కివక్కాణించుతున్నారు. కొన్ని శతాబ్దాలుగా ఈ భావాలతో పెంచిపోషించబడ్డ ఈ నూతన సామ్రాజ్యం ప్రకృతికి, అందులో జీవించే మనిషికీ అపార హాని కలిగించాయనే వాస్తవాన్ని ఈ రోజు గ్రహిస్తున్నారు. ఈ తప్పిదాన్ని దిద్దగల వారిగా వారు గట్టిగా భావిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా జరుగుచున్న ఈ పోరాటాలు తమ అస్తిత్వం ద్వారా ఒక నూతన సంఘీభావాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రపంచవ్యాప్త ప్రజావిజ్ఞాన

ఆందోళన, అసలైన ప్రజావిజ్ఞానం, సమాజంలో విజ్ఞానం అనే అంశాలపై లోక విద్య ఆందోళన తన గళం విప్పుతోంది.

**మొదటి అంతర్జాతీయ లోక విద్య జన ఆందోళన ఐక్యవేదిక:**

| | |
|---|---|
| వేదిక: | విద్యాశ్రమం, సారనాథ్ - వారణాసి, భారతదేశం |
| తేదీలు: | నవంబరు 12-14, 2011. మొదటి రెండు రోజుల సమావేశాలలో నిర్దేశిత విషయాలపై దిగువ తెలిపిన వివరాల ప్రకారం చర్చ జరుగుతుంది. |

1) లోక విద్య - ఆందోళన మరియు ప్రజా విజ్ఞాన ఉద్యమం
2) ఉద్యమానికై చొరవ - ఉద్యమ నిర్వహణ
3) లోక విద్య జన ఆందోళన - అవలంబించవలసిన ఎత్తుగడలు - వ్యవస్థాగత విషయములు

మూడవరోజు లోక విద్య జన ఆందోళన భాష, రచనాశైలి, ప్రసార మాధ్యమాలు, ఆలోచనా సరళిపై అనుసరించవలసిన విధానం. లోక విద్య ఆందోళన అనుసరించే విజ్ఞాన ఉద్యమాలను విభేదించే వారి అభిప్రాయలపై నిర్మొహమాటమైన చర్చ

**గమనిక:**

చర్చలో పాల్గొనదలచినవారు వారణాసి ప్రయాణానికి వలసిన ఏర్పాట్లు స్వంతంగా చేసుకొనవలెను. వారణాసి విద్యాశ్రమం ఆహూతలందరికి భోజన వసతి సదుపాయాలను చేయగలదు. ఈ దిగువ తెలిపిన వ్యక్తులనుండి అదనపు సమాచారం పొందగలరు.


సునీల్ సహస్ర బుద్ధే, వారణాసి budhey@gmail.com phone +91 – 98392 75124
బి. కృష్ణరాజులు, హైదరాబాదు kkbandi@gmail.com phone +91 – 98661 39091
అమిత్ బోస్లే, బోస్టన్ abasole@gmail.com phone + 1 – 61768 67437


మీ రాకను ఆకాంక్షించే

విద్యాశ్రమం, సారనాథ్
వారణాసి